క్లుప్తంగా

ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని తాటికొండ శివారు జీబీ తండాకు చెందిన వాంకుడోత్ బిచ్చ, భూక్య మాన్య ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాలను మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. తారాచంద్రు, దూమయ్య, భద్రు, రవి, రమేష్, సమ్మన్న తదితరులు ఉన్నారు.

పేదల ప్రభుత్వం కాంగ్రెస్

● రాష్ట్ర నాయకుడు కిరణ్ కుమార్



నర్మెట : కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. మచ్చుపహాడ్‌కు చెందిన వేల్పుల రేణుక వెన్నుపూస వ్యాధితో బాధపడుతుండగా స్థానిక నాయకులు కిరణ్ కుమార్‌కు తెలిపారు. కాగా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించగా ఆదివారం రేణుకకు అందజేశారు.

చిన్నమోరీ ఏరియాలో చోరీ

జనగామ : జిల్లా కేంద్రంలోని అమ్మబావి ఏరియా చిన్నమోరీ ప్రాంతంలో ఆదివారం చోరీ జరిగింది. పట్టణానికి చెందిన యాకూబ్ పాషా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వైద్య పరీక్షల కోసం రూ.85వేల నగదుతో పాటు అర తులం బంగారం రింగు, రూ.10వేల విలువ చేసే ఆభరణాలను ఇంట్లో భద్రపరిచాడు. గుండ్లగడ్డలో నివాసముంటున్న తన తల్లి వద్దకు వెళ్లి, మరుసటి రోజు ఇంటికి తిరిగి వచ్చే సరికి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి వెళ్లి కబోర్డులో ఉన్న నగదు, ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం'

కొడకండ్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య తెలిపారు. ఈ నెల 6న వరంగల్‌లో నిర్వహించే జనసభ పోస్టర్‌ను ఆదివారం మండలకేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తాత్సారం వహిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. వరంగల్‌లో నిర్వహించే జనసభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జీడి సోమయ్య, కొనకటి కళింగరాజు, గాయాల బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూబీ పనుల్లో వేగం



నిడిగొండ రైల్వే గేట్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణంలో ఏర్పాటు చేస్తున్న గడ్డర్

భారీ క్రేన్లతో గడ్డర్ ఏర్పాటు
● మూడు గంటల పాటు రైళ్ల నిలిపివేత
● మార్చి వరకు అందుబాటులోకి..

రఘునాథపల్లి : దశాబ్ద కాలంగా వేధిస్తోన్న రైల్వే గేట్ సమస్య పరిష్కారానికి మరికొన్ని నెలల్లో తెర పడనుంది. రఘునాథపల్లి మండలం నిడిగొండ రైల్వే గేట్ వద్ద రూ.5 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఆర్‌యూబీ (రైల్వే అండర్ బ్రిడ్జి) పనులు వేగంగా కొనసాగుతున్నాయి. 2025, మార్చి వరకు ఆర్‌యూబీని అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆ రూట్‌లో వెళ్లే రైళ్లు నిలిపి వేశారు. అఫ్‌లైన్‌లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేసి పాత ట్రాక్‌ను తొలగించి రెండు భారీ క్రేన్లతో 45 టన్నుల సామర్థ్యం గల గడ్డర్‌ను ఏర్పాటు చేశారు. డౌన్‌లైన్‌లో గురువారం మరో గడ్డర్‌ను ఏర్పాటు చేయనున్నారు. రైల్వే ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా యుద్ధప్రాతిపదికన దాదాపు 120 మందితో గడ్డర్‌ను ఏర్పాటు చేశారు. అఫ్‌లైన్‌లో మూడు గంటల పాటు రైళ్లు నిలిచిపోగా, డౌన్‌లైన్‌లో గంటన్నర పాటు రైళ్లు నిలిపి వేశారు. ఆ సమయాల్లో గూడ్స్ రైళ్లు మాత్రమే నడుస్తుండటంతో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా రైళ్లు లేని సమయంలో నిర్మాణ పనులు చేపట్టారు.

నిరీక్షణకు తెర..

సికింద్రాబాద్-కాజీపేట రైల్వే మార్గం కావడంతో ఈ గేట్ వద్ద రైళ్ల రాకపోకలు అధికంగా ఉంటాయి. ఈ క్రమంలో ఒక్కోసారి 10 నుంచి 15 నిముషాల పాటు గేటు మూసి వేయడంతో అత్యవసర పనులపై వెళ్లే వాహనదారులు పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌యూబీ అందుబాటులోకి వస్తే ఈ మార్గం గుండా ప్రయాణించే ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, లక్ష్మితండా, మాధారం, సోమయ్యకుంట తండా, ఖిలాషాపూర్, చౌడారం గ్రామస్తుల నిరీక్షణకు తెర పడనుంది.

త్వరలో బ్లాగ్స్ పుషింగ్

ఒక్కో వైపు ఒక్కో లైన్ చొప్పున రెండు లైన్లుగా ఆర్‌యూబీ నిర్మాణం కానుంది. దీంతో అటు, ఇటుగా రెండు బస్సులు ఒకేసారి సాఫీగా వెళ్లేలా నిర్మాణాలు చేపట్టనున్నారు. రైల్వే లైన్ల కింద పొక్లెయినర్ల సాయంతో మట్టి తొలగించి రెండు వైపులా బ్లాగ్స్ పుషింగ్ చేయాల్సి ఉంది. ఇందుకు ఆరు జాకీల సాయంతో బ్లాగ్స్ పుషింగ్ పనులు చేపడుతామని రైల్వే అధికారుల తెలిపారు.అండర్‌గ్రౌండ్‌లో వర్షపు నీరు ఎప్పటికప్పుడు అన్నంకుంట వైపు సాఫీగా వెళ్లేలా పైపులైను పనులు కొనసాగుతున్నాయి.

చెరువులు నింపడమే ధ్యేయం

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి



కాల్వను పరిశీలిస్తున్న బాల్‌రెడ్డి

బచ్చన్నపేట : మండలంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల చెరువులను నింపడానికి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి వచ్చే నీటిని మండలంలోని తాళ్ల చెరువు, గుడి చెరువు, చింతలకుంటను నింపడానికి కొడవటూర్, బసిరెడ్డిపల్లి గ్రామాల మధ్య ధ్వంసమైన కాల్వను మరమ్మతు చేయించామన్నారు.నాయకులు జంగిటి విద్యానాథ్, వేముల వెంకట్‌గౌడ్, గుగ్రప్పు బాల్‌రాజు, ఎద్దు హరీష్, వద్ది వెంకటయ్య, నీల రమేష్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



బచ్చన్నపేట: పూజలు చేస్తున్న భక్తులు

బచ్చన్నపేట : మండలంలోని కొడవటూర్ స్వయంభూ సిద్ధేశ్వరాలయంలో కార్తీక మాస చివరి ఆదివారం అమావాస్య సందర్భంగా పూజలు నిర్వహించారు. ఆలయానికి భక్తులు ఉదయం నుంచే తరలివచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అభిషేకాలు, అన్నపూజ నిర్వహించారు. ఆలయం ఎదుట కార్తీక దీపాలు వెలిగించారు.అర్చకుడు, ఈఓ వంశీ, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



జనగామలో..

రామలింగేశ్వరుడికి అన్నపూజ

జనగామ : శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం ముగిసింది. లక్ష దీపోత్సవం, దీపారాధన, అభిషేకాలు, స్వామి వారి కల్యాణోత్సవం తదితర పూజలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి రోజు ఆదివారం పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడు శివరాజు స్వామికి అభిషేకాలు, అన్నపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం, కోశాధికారి శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు కిష్టయ్య త్యాగం చిరస్మరణీయం



స్టేషన్‌ఘన్‌పూర్: పోలీస్ కిష్టయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముదిరాజ్ నాయకులు



పాలకుర్తిలో..



జనగామ రూరల్: చౌరస్తాలో..

● ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య

స్టేషన్‌ఘన్‌పూర్ : ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పోలీస్ కిష్టయ్య సేవలు చిరస్మరణీయమని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్యముదిరాజ్ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ కిష్టయ్య త్యాగం మరువలేదని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బూర్ల శంకర్, గోరంట్ల యాదగిరి, చెన్నూరి వెంకటేశ్వర్లు, కొండ వేణు, చిక్కుడు రమేశ్, శాగ సురేష్, రేగుల రాకేష్, బూర్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కిష్టయ్యకు నివాళి

జనగామ రూరల్: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద చౌరస్తాలో ముదిరాజ్ ఎంప్లాయీస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్ కిష్టయ్య వర్ధంతిని నిర్వహించారు. ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు పిట్టల కుమార్, మామిండ్ల అంజయ్య, కోటి, పెండల శ్రీనివాసు, శానబోయిన ఉమేష్, నీల యాదగిరి తుపాకుల రాములు, ఏసబోయిన బాల నరసయ్య, శంకర్ ,రాజబోయిన లక్ష్మీనారాయణ, పిట్టల సురేష్, అజయ్, ఉపేందర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

పాలకుర్తి : ప్రత్యేక తెలంగాణ సాధనకు ప్రాణాలర్పించిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డాక్టర్ కల్నల్ భిక్షపతి అన్నారు. ఆదివారం పాలకుర్తిలో ముదిరాజ్‌ల సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జ్ చిక్కుడు రాములు, మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి నిర్వహించారు. ముదిరాజ్‌ల సంఘం జిల్లా నాయకుడు సదానందం, మామిండ్ల సోమయ్య, దాసరి మధు, గోరంతల ఎల్లస్వామి, నీరటి సోమయ్య, మామిండ్ల శోభన్‌బాబు, నీరటి సోమయ్య, రేగుల సోమయ్య, సాయి పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక



యాదవరెడ్డి, పవన్‌కుమార్

రఘునాథపల్లి : టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎ.యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.పవన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఎ.శ్రీనివాసులు, వై.విజయరాణి, కోశాధికారిగా శాగ నర్సయ్య, కార్యదర్శులుగా టి.జితేందర్, ఎస్.నరసింహులు, కోన్నలతిన, కె.ప్రభ, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్‌గా టి.శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ గ్రామ కమిటీ..

జఫర్‌గఢ్ : మండలంలోని తిమ్మాపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొట్టె శంకర్, ఉపాధ్యక్షుడిగా రాజేందర్, అధికార ప్రతినిధిగా నాగపురి పవన్, ప్రధాన కార్యదర్శిగా ఇల్లందుల నవీన్, కోశాధికారిగా తూల కుమార్, సలహాదారుడిగా మంద భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా గొట్టె చందు, ఎన్నికయ్యారు. అలాగే ఎంఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇల్లందుల యాదగిరి, ఉపాధ్యక్షులుగా జోగు రత్నం, అధికార ప్రతినిధిగా ఇల్లందల యాదయ్య, గాదె పరమేష్, సలహాదారులు ఇల్లందల విజయ్, కోశాధికారిగా సంపత్ ఎన్నికయ్యారు.

మండల టైల్స్ కార్మికుల యూనియన్..



బచ్చన్నపేట : మండల టైల్స్ కార్మికుల నూతన యూనియన్‌ను ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎలిపెద్ది రమేశ్, అధ్యక్షుడిగా గంధమల్ల కిష్టయ్య, ఉపాధ్యక్షుడిగా మేకల మల్లేష్, కార్యదర్శిగా గొట్టె అంజనేయులు, కోశాధికారిగా కర్రె పర్వతాలు, సలహాదారులుగా చంద్రమౌళి, కనుకయ్య, బడికె శ్రీకాంత్, గొట్టె తిరుపతి, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ..

కొడకండ్ల: మండలంలోని రామన్నగూడెం బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా కున్సోత్ సోమ్లానాయక్, ఉపాధ్యక్షుడిగా ఏషబోయిన కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా తీగల ఉపేందర్‌ను ఎన్నుకున్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, కాటూరి కృష్ణమూర్తి, అనిల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నర్మెట: బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ



జనగామ రూరల్: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జమున

చిల్పూరు : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మండల స్థాయి పునరుత్పాదక శక్తి వనరులు అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సంపత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ దాసరి గోవర్ధన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, శ్రీలత, సీఆర్పీలు గుగులోత్ రవీందర్, జీడి కోర్నేల్ రమేష్ పాల్గొన్నారు.

పునరుత్పాదక శక్తిని భవిష్యత్‌కు అందించాలి

పాలకుర్తి టౌన్ : పునరుత్పాదక శక్తి వనరులను భవిష్యత్ తరాలకు అందించి వాతావరణ కాలుష్య నివారణకు విద్యార్థులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీడీఓ ఆవుల రాములు అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థులకు మండల స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పాయం శోభారాణి, ఎమ్మార్సీ సిబ్బంది నరేష్, కిషన్, రమేష్, జూలురి రమేష్, శ్రీకాంత్, వేణు, ప్రణయ్, దామోదర్, సుధారాణి, స్వప్న పాల్గొన్నారు.

లింగాలఘణపురం : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులు సాయివరుణ్ (మోడల్ స్కూల్), కారుణ్య (కేజీబీవీ), శ్రీవల్లిక (నవాబుపేట)లకు ఎంఈఓ విష్ణుమూర్తి బహుమతులు అందజేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా స్థానిక ఎమ్మార్సీ భవనంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆదివారం పునరుత్పాదక శక్తి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ కొమురయ్య, హెచ్‌ఎం రమేశ్, శోభారాణి, కొండ రవి, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, రమేశ్, లవన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచనలతో పోటీతత్వం

నర్మెట : వ్యాస రచనలతో విద్యార్థుల్లో పోటీతత్వాన్ని నింపుతాయని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల స్థాయి వ్యాసరచన పోటీలను స్థానిక ఎంఆర్సీ భవనంలో నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆగయ్య, రవీందర్, రాజు, సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

పునరుత్పాదక శక్తిపై వ్యాసరచన పోటీలు

జనగామ రూరల్ : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం విద్యార్థులకు మండలస్థాయిలో పునరుత్పాదక శక్తి వనరుల అంశంపై ఎంఈఓ వంగాల రాజేందర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించారు.ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పోకల జమున హాజరై మాట్లాడుతూ.. పునరుత్పాదక వనరులను ప్రజలు వాడుకోవాలని అన్నారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహంకాళి హరిచంద్ర గుప్త, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, శంకర్ రెడ్డి, బాలరాజు, సత్తయ్య,కనకయ్య, వసంత తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



రఘునాథపల్లి : మండల కేంద్రంలోని మహాదేవ స్వామి ఆలయంలో కార్తీకమాసం అమావాస్య సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యుడు, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు పోకల శివకుమార్ ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్ : అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు.రాజీవ్ చౌరస్తాలో మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగూరి మధు, రామగిరి నాగరాజు ఆధ్వర్యంలో అన్నదానం చేయగా, శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఇమ్మడి అశోక్, చారగొండ్ల రవి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గజ్జి సంతోస్‌కుమార్, నాగమళ్ల సోమేశ్వర్, దొడ్డ వెంకటేశ్వర్లు, సింగ వెంకట్‌రాజు, అవిరినేని పోతన రావు,అల్లడి వాసవి, వీరమణి పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి

పాలకుర్తి : పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయించాలని బీజేపీ మండల అధ్యక్షుడు దుంపలి సంపత్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రూ.కోట్ల నిధులతో చేపట్టిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని పనులు పూర్తి కావడం లేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంపత్ అన్నారు.

జీఓ నంబర్ 317ను సరిచేయాలి

పాలకుర్తి: ఉపాధ్యాయులు సంక్షేమానికి జారీ చేసిన జీఓ నంబర్ 317ను సరిగా లేదని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి విడుదల చేసిన జీఓ నంబర్లు 243, 244, 245లను జారీ చేయడం సరైందికాదన్నారు. 317 కారణంగానే పలువురికి నష్టం కలిగిందని, తక్షణమే న్యాయం జరిగే జీఓను విడుదల చేయాలని ఇమ్మడి అశోక్ డిమాండ్ చేశారు.

పరామర్శ

కొడకండ్ల : పాకాల గ్రామానికి చెందిన ప్రభంజన్ కుమార్ సతీమణి పుష్ప అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది.కాగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీతో పాటు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పేరం రాము, సోమరాములు, వెంకటేశ్వర్‌రావు, ప్రేమ్ కుమార్, రాజిరెడ్డి, సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సింహగర్జనకు తరలిన నాయకులు

తరిగొప్పుల : హైదరాబాద్‌లో నిర్వహించిన సింహగర్జన సభకు ఆదివారం మండలంలోని నాయకులు తరలివెళ్లారు. ఐక్యత కోసం మాల మహానాడు చేపట్టిన మహా పాదయాత్ర 1,200 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'హలో మాల.. చలో హైదరాబాద్' సభకు వెళ్లారు.

సన్మానం



స్టేషన్‌ఘన్‌పూర్ : ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి దివ్యాంగుల ట్రై సైకిల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభతో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన మండలంలోని శివునిపల్లికి చెందిన తోట సురేందర్‌ను గ్రామ మున్నూరుకాపు సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సురేందర్ రాష్ట్రస్థాయి దివ్యాంగుల పోటీల్లో ప్రతిభ చూపడం హర్షణీయమన్నారు. నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొంతం శ్రీనివాస్, నాయకులు తోట వెంకటేశ్వర్లు, తోట సోమయ్య, తోట రమేష్, గాండ్ల సతీష్, గాండ్ల మహేందర్, దండు ఎల్లయ్య, తోట అఖిల్, రాము, వేణు, పింగిలి రాహుల్ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన పదిమంది కానిస్టేబుళ్లు

పాలకుర్తి టౌన్ : పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం శిక్షణ పూర్తి చేసుకున్న 10 మంది పోలీసులు విధుల్లో చేరినట్లు ఎస్సై లింగారెడ్డి తెలిపారు. విధుల్లో చేరిన వారిలో పి.మనోజ్ కుమార్, రోహిత్, శ్రీకాంత్, రవి, ప్రశాంత్, సందీప్‌రెడ్డి, అశ్విని, స్వాతి, యాస్మిన్, సమత ఉన్నారు.

కల్లుగీత కార్మికుడికి గాయాలు

కొడకండ్ల : మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు ముత్యం యాకయ్యగౌడ్ ఆదివారం తాటి చెట్టుపై నుంచి పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారు.

'మాదిగల ఐక్యతను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు'

జనగామ రూరల్ : సుప్రీం కోర్టు మాదిగ జాతికి ఇచ్చిన తీర్పును కొంతమంది సోషల్ మీడియా కేంద్రంగా మాదిగలను రెచ్చగొట్టి వారి ఐక్యతను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని, అవహేళన భావంతో మాట్లాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని ధర్మకంచ అంబేడ్కర్ కమ్యూనిటి హాల్‌లో మాదిగ సంఘాల నాయకులు ఊడుగుల సాగర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాదిగల అస్తిత్వ పోరాటం ఐక్య కార్యాచరణపై చర్చించారు.ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలంకరణలో ప్రభుత్వ కార్యాలయాలు

జనగామ: ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని జిల్లా సమీకృత కలెక్టరేట్, మున్సిపల్, జిల్లా పరిషత్, పురపాలిక, తహసీల్దార్‌తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు.

నియామకం

పాలకుర్తి టౌన్ : మున్నూరు కాపు సంఘం మండల యూత్ ఉపాధ్యక్షుడిగా వీరమళ్ల శ్రీకాంత్‌ను నియమిస్తు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సారంగపాణి, రాజు ఉత్తర్వులు జారీ చేశారు.

'ఎమ్మెల్సీగా ఒక్క అవకాశం ఇవ్వండి'



లింగాలఘణపురం : రాష్ట్రంలోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి త్వరలో జరగబోయే వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఒక్క అవకాశం ఇవ్వాలని టీయూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జంగిటి కైలాసం కోరారు. ఆదివారం మండలంలోని నెల్లుట్ల శ్రీనివాసనగర్ కాలనీలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రవీందర్‌రావు నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీయూటీఎఫ్ నుంచి కై లాసంను ప్రకటిస్తున్నానని చెప్పారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుర్రా రమేష్, ఈర్యా, వెంకటేశ్వర్లు, రమేష్, హరిశంకర్, జూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గుడుంబా తయారీదారులపై కేసు

దేవరుప్పుల : బోడబండా తండాలో గుడుంబా తయారు చేస్తున్న వారిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. బోడ మల్లేష్, మంజుల దంపతులు గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న సమాచారం మేరకు దాడి చేయగా నాలుగు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోని, 15 లీటర్ల బెల్లం పానకం గుర్తించి ధ్వంసం చేసినట్టు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. అలాగే జనగామ-సూర్యాపేట రహదారిలో నంబర్ ప్లేటు లేని బైక్‌పై ఇతరులకు విఘాతం కల్పిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జఫర్‌గఢ్: సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు



పాలకుర్తి టౌన్: వల్మిడి ఆలయం వద్ద..



పాలకుర్తి: గూడూరు ఆత్మీయ సమ్మేళనంలో..

జఫర్‌గఢ్ : మండలంలోని కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986-87, 1989-90లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడి ఎన్నో ఏళ్ల తర్వాత పాఠశాల వేదికగా సమ్మేళనం ద్వారా పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు .ఈ సందర్భంగా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకోవడంతో పాటు తరగతి గదుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సందడిగా పూర్వ విద్యార్థుల కలయిక

పాలకుర్తి టౌన్ : పాలకుర్తి, వల్మిడిలోని ఆలయాలను స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986-88 బ్యాచ్‌కు చెందిన ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సందర్శించి ఫొటోలు దిగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాతజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

పాలకుర్తి : మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 1997-98లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్య నేర్పించిన గురువులు తిరుమలయ్య, ఉపేందర్‌రావు, రఘుపతి రావులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి అర్జుల రాంరెడ్డి (ఎన్‌ఆర్‌ఐ), గుండె రాధిక బాల్య మిత్రులతో కలిసి పాఠశాల అభివృద్ధికి రూ.1.50 నిధులు అందజేస్తామని అంగీకరించారు. ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, మడత రవీంద్రుడు, సర్దార్ అశోక్, అర్జుల రాంరెడ్డి, గాదరి నర్సింగులు, శ్రీధర్, సంపత్, కళావతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

● కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుమార్‌గౌడ్



రఘునాథపల్లి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.కుమార్‌గౌడ్ సూచించారు. ఆదివారం నిడిగొండ సెయింట్ పీటర్ ఫౌండేషన్ హై స్కూల్‌లో కబడ్డీ విభాగంలో మహిళా క్రీడాకారుల ఎంపిక పోటీలు ప్రారంభించారు. ఎంపికైన వారికి ప్రతీ రోజు కోచింగ్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. 7 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర కార్యదర్శి తోటకూరి గట్టయ్య, జిల్లా కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, సుధాకర్, అన్నెపు కుమార్, నూకల రాజన్న, చందర్, రాజు, అనిత, రేణుక, సురేష్, సాంబరాజు పాల్గొన్నారు.